స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేకానుబంధంతో సహా

గుణము పొదుపు
లక్షలాదులు సుప్రయోగించు
సాధారణము పాకెట్టు శీఘ్రం ఉమ్మ
నంజన్‌గూడు పండ్లపొడి
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అల్‌మంత్రేక్ నరముల బలవృద్ధి టానిక్
ఉజ్జ్వలా ఆరోగ్యమును వృద్ధిపరచును
బృంగామలక తైలము
మా స్టాకిస్టులుగా నుండుట మీ కిష్టమేనా?

VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd No. 203

విశాలాంధ్ర

File Copy

704217

ముఖ వర్చస్సుకు, కంటి భద్రతకు మంచిది.
Kamal KUM-KUM
KUM-KUM & KAJAL
K A M A L
ఉత్పత్తిదారులు: కమల్ (ప్రొడక్ట్స్), ముర్గాంగ్, బొంబాయి-14.

సంపుటి 23 సంచిక 140 | విజయవాడ 15-8-73 బుధవారం | 20 పేజీలు 25 పైసలు

సమాజానికి శత్రువులైన దొంగ నిల్వదారులకు కఠిన శిక్షలు

భారత స్వాతంత్ర్యదినోత్సవ సందేశంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 14

దేశంలోని గడ్డుపరిస్థితులను అవకాశంగా తీసుకొని సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న దొంగ నిల్వదార్లను అక్రమ లాభార్జనపరులను కఠినంగా శిక్షించాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ కోరారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దేశ ప్రజలను ఆకాశవాణిద్వారా సందేశమిచ్చారు.

వర్షాలు బాగా కురుస్తున్నందున ఖరీఫ్ పంటలు బాగా ఉంటాయని ఈ తరుణంలో ఆహారధాన్యాల సేకరణ, పంపిణీ బాధ్యతలు అప్పగించబడిన అధికారులు అందుకు భయాలను, పక్షపాతము లేకుండా తమ బాధ్యతల్ని నిర్వర్తించాలని రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు.

దేశంలో కరువుల, ధరలపెరుగుదల వల్ల ప్రజలు చాలా బాధలకు గురౌతున్న సమయంలో కొందరు నీతి బాహ్యులైనవారు అక్రమ లాభార్జనకు పాల్పడటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని న్యాయ నిబంధనల క్రింద అరికట్టి తీవ్రంగా శిక్షించాలని పేర్కొన్నారు.

దేశం ఎదుర్కొంటున్న దేశ ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా కనీసం మూడు సంవత్సరాలపాటు సమ్మెలు. లాకౌట్లపై మారటోరియం ప్రకటించాల్సిందిగా రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు.

ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్నప్పుడు సమ్మెలు. లాకౌట్లు, బంద్‌ల వల్ల ప్రయోజనాల కంటే నష్టం కలుగుతుందని ఆయన తన

(మిగతా 2 వ పేజీలో)

టుమ్రీ

అయ్యో ఇవాళ ఆగస్టు పదిహేను
పాలనం చేను మేసేటి కంచేను
చీల్చుకు చీకటి నిర్బంధాల తోను
ఉదయించాలి ఆర్థిక సమతా భాను

స్వాతంత్ర్యయోధుల పరిచయ గ్రంథం

న్యూఢిల్లీ, ఆగస్టు 14

స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన యోధులను పరిచయం చేసే పుస్తకం మూడవభాగాన్ని విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు ఆవిష్కరించారు. ఈభాగంలో 1857 స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన 1800 మంది జీవిత చరిత్రలు ఇవ్వబడ్డాయి.

రాష్ట్ర గవర్నర్ సందేశం

హైదరాబాద్, ఆగస్టు 14

ప్రస్తుత సమస్యలను అర్థం చేసుకొని సామాన్య ప్రజల ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలకు సహకారాన్ని అందించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ రాష్ట్ర ప్రజలకు నేడు విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇచ్చిన ఒక సందేశంలో గవర్నర్ ఈ విజ్ఞప్తి చేశారు.

సమాజంలోని బలహీనవర్గాలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రజలపై ఉంది. ఈ పవిత్ర కర్తవ్యంలో మనం విఫలం కాకూడదు అని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

"దేశ ప్రయోజనాలకోసం అనేక త్యాగాలు చేయగలరని రాష్ట్ర ప్రజల గత చరిత్ర నిరూపిస్తుంది. మన దేశ శక్తిని నిరూపించు కొనవలసిన సమయం ఆసన్నమైంది. దేశస్వాతంత్ర్య పరిరక్షణకు మనం మరోసారి పునరంకిత మవుదాం. ఏరూపంలోనైనా సాగే దోపిడీని మనం అరికడదాం" అని గవర్నరు తన సందేశంలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం త్వరలో ఏర్పడగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

శ్రీ ఖండూభాయ్ దేశాయ్ తన సందేశంలో

(మిగతా 8 వ పేజీలో)

రు. 1.17 లక్షల ధాన్యం, బియ్యం స్వాధీనం

నెల్లూరులో

హైదరాబాద్, ఆగస్టు 14

పౌరసరఫరాలశాఖకు చెందిన విజిలెన్సు విభాగం పోలీసు ఇన్‌స్పెక్టర్ నెల్లూరులోని శ్రీ లక్ష్మీ రైస్‌మిల్లుపై దాడిచేసి రు. 1.17 లక్షల విలువచేసే ధాన్యం, బియ్యం. నూకలు, తౌడు నిల్వలను స్వాధీనం చేసుకొన్నారు.

అక్రమ పద్ధతుల ద్వారా నిల్వలు చేసినందుకు మిల్లు భాగస్వాములలో ఒకరైన శ్రీ జయచంద్ర గుప్తను అరెస్టు చేశారు.

మరొక చోట వ్యాపారి శ్రీ గుర్రం వెంకటరమణయ్య దుకాణంపై దాడిచేసి 140 బస్తాల బియ్యాన్ని స్వాధీనపరచుకొన్నారు.

దుకాణదారుని అరెస్టు చేశారు.

హక్సర్ ఢాకా పయనం నేడే

న్యూఢిల్లీ, ఆగస్టు 13

రావల్పిండిలో జరిగిన పాక్ చర్చలలో భారత్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన శ్రీ హక్సర్ రేపు ఢాకా వెళుతున్నారు. ఆగస్టు 18 నుండి ఢిల్లీలో జరిగే చర్చలు ప్రారంభం కానున్న దృష్ట్యా ముందుగా ఢాకాలో సంప్రదింపులకు ఆయన వెళుతున్నారు. విదేశాంగ శాఖలో బంగ్లాదేశ్ వ్యవహారాలు చూస్తున్న సంయుక్త కార్యదర్శి శ్రీ ఏ. ఎస్. చిబ్బర్ కూడా హక్సర్‌తోబాటు వెళుతున్నారు.

ఆగస్టు 17 న హక్సర్ తిరిగి వస్తారు. శుక్రవారం మధ్యాహ్నం పాక్ ప్రతినిధి వర్గం ఢిల్లీకి రానున్నది.

అజీజ్ అహ్మద్ నాయకత్వాన పాక్ ప్రతినిధివర్గం

రావల్పిండి, ఆగస్టు 14

ఆగస్టు 18న కొత్త ఢిల్లీలో జరిగే పాక్ భారత్ చర్చలలో రక్షణ విదేశ వ్యవహారాల శాఖ మంత్రి అజీజ్ అహ్మద్ నాయకత్వాన పాక్ ప్రతినిధివర్గం పాల్గొంటుందని ఇక్కడ అధికార ప్రకటన వెల్లడించింది.

నిరసన దినంగా ఆగస్టు 26

కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 14

దేశవ్యాపితంగా ఆగస్టు 26 న "జాతీయ నిరసనదినం" పాటించాలని కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు నేడిక్కడ నిర్ణయించాయి.

శ్రీ జె.బి. కృపలాని అధ్యక్షతన సమావేశమైన 8 ప్రతిపక్షాల నాయకులు ఈ నిర్ణయం తీసుకొన్నారు.

"ఆహార సరఫరా, ధరలను అదుపులో పెట్టడం, శాంతి భద్రతలను కాపాడటం, మంచి పరిపాలన, అన్నిస్థాయిలలో అవినీతి నిర్మూలించటం, న్యాయస్థానాల స్వయంప్రతిపత్తిని కాపాడటం - వీటిలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నాము. ఆరోజున బహిరంగసభలు జరుగుతాయి.

ఈ సమావేశానికి శ్రీ కృపలాని, శ్రీ అశోకమెహతా, శ్రీ సి. బి. గుప్తా (సిండికేట్), శ్రీ కర్పూరీఠాకూర్ (యస్. యస్. పి), శ్రీ పీలూమోడి (స్వతంత్రపార్టీ) శ్రీ బిజూపట్నాయక్ (ప్రగతిపార్టీ), శ్రీ శ్యామ్‌బాబు యాదవ్ (బి. కె. డి.), శ్రీ ఎరా సెజియన్ (డి. యం. కె.), శ్రీ ప్రకాష్‌సింగ్‌బాదల్ (అకాలీదళ్), డాక్టర్ ఎ. జె. ఫరీదీ (ముస్లిమ్ మజ్లిస్) హాజరయ్యారు.

ప్రధానితో కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14

సిండికేటునాయకుడు శ్రీ కామరాజ్ గతవారం చివరలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారు

1969 లో కాంగ్రెస్ చీలిపోయిన అనంతరం కామరాజ్ ప్రధానిని కలుసుకోవడం ఇదే ప్రథమం

ప్రస్తుతానికి తమిళనాడుకు పరిమితమై పని చేసుకొంటానని ఆయన ప్రధానికి చెప్పినట్లు తెలుస్తున్నది.

ఆయన ఆరు రోజులు న్యూఢిల్లీలో వుండి నిన్న మద్రాసుకు వెళ్ళారు.

ప్రధానిని కామరాజ్ మరోసారి త్వరలో కలుసుకోవచ్చని భావించబడుతున్నది.

నాంఫెన్‌వైపు చొచ్చుకొస్తున్న విముక్తిసేన

నాంపెన్, ఆగస్టు 13

నాంపెన్‌కు ఈశాన్యంగా 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న క్యాన్ గ్రామం నుండి కంబోడియా సేనలు పారిపోతున్నాయని విముక్తిసేన ఎలాంటి అడ్డులేకుండా ముందుకు వచ్చేస్తున్నదని అక్కడినుండి అమెరికా సైనిక వార్తా సంస్థ.

సెలవు

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మా కార్యాలయానికి సెలవు. ఆగస్టు 16 విశాలాంధ్ర వెలువడదు. పునర్దర్శనం ఆగస్టు 17 న.

— మేనేజరు

వాగ్దాన భంగం రోజు పాటింపు

టీచర్స్ యునైటెడ్ ఫ్రంట్ పిలుపు

హైదరాబాద్, ఆగస్టు 13

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యునైటెడ్ ఫ్రంటు కార్యాచరణ సమితి సెప్టెంబర్ 5 వ తేదీ వాగ్దానభంగం దినంగా పాటించి మూకుమ్మడిగా క్యాజువల్ లీవులు పెట్టాలని ఆదేశించింది.

సెప్టెంబర్ 5 వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవంగాను అధికారులు జరిపే ఉత్సవాలను బహిష్కరించాలని కూడా ఆదేశించింది.

ఫ్రంటు కన్వీనర్ శ్రీ కె వి. అయ్యర్ ఈ విషయాన్ని తెలియచేస్తూ ప్రభుత్వం తమ కోర్కెల ఎడల చూపుతున్న నిర్లక్ష్యానికి టీచర్లు నిరసన తెలుపుతారని అన్నారు.

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు!



గ్లాసుకో ఘడియ చొప్పున తండ్రి ఆయుష్షు క్షీణిస్తుంటే ఏ బిడ్డయినా చూస్తూ వూరుకోగలడా!
రాముా! నువ్వు నా బిడ్డలాంటివాడివి! ఏ తండ్రయినా తన బిడ్డకి తాగుడు నేర్పి చెడిపొమ్మని అనగలడా!

కృష్ణ సమర్పించు పద్మాలయా పిక్చర్స్
PADMALAYA PICTURES
దేవుడు చేసిన మనుషులు
ఈస్ట్‌మన్ కలర్
కథ-నిర్మాత: జి.హనుమంతరావు
దర్శకత్వం: వి.రామచంద్రరావు B.A.(HONS)
నిర్వహణ: జి.ఆదిశేషగిరిరావు B.Sc.,
మాటలు: త్రిపురనేని మహారథి సంగీతం: రమేష్ నాయుడు డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: వి.యస్.ఆర్.స్వామి W.I.C.A.

కొత్తదనం కోరే కోట్లాది ప్రేక్షకులు ముక్తకంఠంతో ప్రశంసిస్తున్న రంగుల స్వప్నం!



నా పతనమే మీ పంతమైతే చావుబ్రతుకుల్లో ఉన్న నా తల్లి కోసం నేను చెల్లించాల్సిన పరిహారం అదే అయితే - ఈ బలిపశువుతో ఆనందమే మీ కోరికయితే-కానివ్వండి బాబూ!
ఒకరి దుఃఖాన్ని నా సంతోషంగా మార్చుకొనేటంత నీచుణ్ణికాదు! పూజకు పనికివచ్చే పుష్పాన్ని ఎవరైనా కాళ్లతో నలిపేస్తారా?!
THARKARAMA

పురజనుల కోరికపై విజయవాడ శేష్‌మహల్ (A.C)లో 2 వ వారం కూడ ప్రదర్శింపబడును.
ఆంధ్ర: తారకరామా ఫిలింస్
[illegible] భారత్ ఫిలింస్ హైదరాబాద్: శ్రీతారకరామా ఫిలింస్ మైసూరు: మూవీలాండ్ మూవీస్

విశాలాంధ్ర

1973 ఆగస్టు 15 బుధవారం

సవాలు చేస్తున్న స్వాతంత్ర్య దినోత్సవం

నూటికి పదిమందిగా ఉన్న భూస్వాములు గుత్త పెట్టుబడిదారులు, అధిక లాభార్జనపరులు, దొంగ నిల్వదారులు నూటికి 90 మందిగా ఉన్న దేశ ప్రజలను అధిక ధరలు, అధిక లాభార్జనలద్వారా దోచుకోవడానికి, దేశ ఆర్థిక వ్యవస్థపై తమ యిచ్చవచ్చిన విధంగా పెత్తనం సహించి నడిపించడానికి పెచ్చరిల్లుతున్న సమయంలో నేడు మన 26వ స్వాతంత్ర్య దినోత్సవం వచ్చింది.

స్వాతంత్ర్య ఫలితాలు నూటికి 10 మందిగా ఉన్న అల్ప సంఖ్యాకులకు చెందే మార్గాన దేశం పయనించాలా? లేక నూటికి 90 మందికి చెందే మార్గాన పయనించాలా? అన్న సవాలును ఈ స్వాతంత్ర్య దినోత్సవం మన ప్రజల యెదుట విసిరింది.

ఈ సవాలును నేడు దేశంలోని అశేష కార్మిక, కర్షక పేద, మధ్య తరగతి ప్రజానీకం స్వీకరించారు.

ఆహార ధాన్యాలను, నిత్య జీవితావసర వస్తువులను దాచివేసి, ప్రజల ఆకలితో వ్యాపారం చేసే, కల్తీ సరకులతో ప్రజల ప్రాణాలను తీసే దొంగ వర్తకులను దొంగ రవాణాదారులను, అక్రమార్జనపరులను, లంచగొండి అధికారులను పట్టి బైటికి లాగడానికి ఒక్కుమ్మడిగా దేశమంతటా నేడు ప్రజలు ప్రత్యక్ష కార్యాచరణకు విజృంభించుతున్నారు.

26 సంవత్సరాలుగా తాము కష్టించి సృజించిన సంపదను ఈ పెట్టుబడిదారీ, భూస్వామ్యవర్గాలు చేజిక్కించుకున్న ఫలితంగానే నేడు ఆకలి, నిరుద్యోగం దారిద్ర్యాల మధ్య తాము దుర్భర జీవితాలను గడుపవలసి వస్తున్న విషయాన్ని అశేష శ్రామిక ప్రజానీకం తమ జీవితానుభవం ద్వారా గుర్తించుతున్నారు. రాజకీయ చైతన్యంతో ఆత్మ విశ్వాసంతో పోరాట రంగాల్లోకి దిగుతున్నారు.

గుత్త పెట్టుబడిదారీ భూస్వామ్య విధానాలను నిర్మూలించి దేశం సోషలిజం వైపు పయనించడానికి సమరశీల పోరాటాలు సాగించే నిమిత్తం సమైక్యమవుతున్నారు.

నేడు దేశంలోని రాజకీయ పరిణామాలపై శ్రామిక వర్గమూ, యితర ప్రజాతంత్ర అభ్యుదయ శక్తులు తమ ప్రభావాన్ని కల్పించగల్గిన దశ ఏర్పడిందని నేటి పరిస్థితులు విశదం చేస్తున్నాయి.

దేశ సమస్యలను పరిష్కరించడంలో జాతీయ బూర్జువా వర్గం విఫలమౌతున్న కొలదీ, దాని ప్రతిష్ఠ పలుకుబడి దిగజారుతున్న కొలదీ, అత్యంత విప్లవయుత వర్గమైన శ్రామికవర్గ పాత్ర నానాటికీ హెచ్చుతుంది. నూతనవర్గ, రాజకీయ పొందిక రూపొందుతుంది.

ఈ మహత్తర సమయంలో శ్రామికవర్గం యితర ప్రజాతంత్ర అభివృద్ధికర శక్తులను ఏ మేరకు సమైక్యం చేయడంలో కృతకృత్యం కాగలదో ఆ మేరకు సమరశీల జాతీయ ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించడానికి జాతీయ ప్రజాతంత్ర విప్లవ పరిపూర్తికి సాగిపోడానికి వీలవుతుంది.

మన దేశ స్వాతంత్ర్యం 27వ సంవత్సరంలో ప్రవేశించుతున్న సమయంలో ఇట్టి సమరశీల పోరాటాలను నడిపించడంలో దేశంలోని వామపక్ష, ప్రజాతంత్ర శక్తులన్నీ సమైక్యం గావడమే తక్షణ కర్తవ్యం.

గోవా ముఖ్యమంత్రిగా శ్రీమతి శశికళ

పనాజి, ఆగస్టు 13

గోవా, డామన్ డయ్యూ కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిగా శ్రీమతి శశికళ కాకోద్కర్ నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

ఆమె, గతరాత్రి మరణించిన ముఖ్యమంత్రి దయానంద బండోద్కర్ కుమార్తె. ఆయన మంత్రివర్గంలో శ్రీమతి శశికళ విద్యాశాఖ స్టేట్‌మంత్రిగా ఉన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఎస్. కె. బెనర్జీ ఆమెచే ప్రమాణ స్వీకారం చేయించారు. బండోద్కర్ మంత్రివర్గ సభ్యులు శ్రీ ఆన్ గోంకర్, శ్రీమతి ప్రతాప్‌సింగ్‌రాణె కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

గవర్నర్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన ఈ ఉత్సవానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్, ఆయన భార్య, గోవా స్పీకర్ [illegible] తదితర అధికార్లు హాజరయ్యారు.

పాలకొల్లులో ఇటీవల కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు బియ్యం అమ్ముతున్నప్పుడు కొనుగోలు చేయటానికి వచ్చిన జనం

గవర్నర్ సందేశం

1వ పేజీ తరువాయి)

యింకా యిలా పేర్కొన్నారు:

రాష్ట్రంలో కొంతకాలంపాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగిందనటంలో ఎటువంటి సందేహంలేదు. ఫలితంగా ప్రజాజీవనానికి తీవ్ర అటంకం కలిగింది.

మామూలు పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్రపతిపాలన విధించబడింది. ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ప్రజల సహకారం వల్ల రాష్ట్రంలో పూర్తిగా మామూలు పరిస్థితులు ఏర్పడ్డాయి.

నిరుద్యోగం, ధరల పెరుగుదల వల్ల రాష్ట్రప్రజలు ప్రస్తుతం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ తీవ్ర సమస్యలను పరిష్కరించేందుకు మొత్తం ప్రభుత్వ యంత్రాంగాన్ని సంసిద్ధంగా వుంచటం జరిగింది

రాష్ట్రం ఎదుర్కొంటున్న ఈ సమస్యలను పరిష్కరించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకారాన్నియివ్వవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

కాశ్మీర్ ముఖ్యమంత్రి సందేశం

శ్రీనగర్, ఆగస్టు 14

దేశం సత్వరంగా ముందుకు సాగిపోతుండటాన్ని, విద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో సాధించిన ప్రగతి, దీని ఫలితంగా తలసరి ఆదాయం పెరగటం సూచిస్తున్నాయని కాశ్మీర్ ముఖ్యమంత్రి సయ్యద్ మీర్ ఖాసిం నేడు పేర్కొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఒక సందేశమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారత్ మనగలదని ఋజువయిందని ఆయన అన్నారు.

వ్యక్తుల ఉపాధి కల్పన పథకాలద్వారా ఉపాధి కల్పన అవకాశాలను, ఉత్పత్తిని పెంపుచేయటానికి ప్రయత్నించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ వినియోగంపై ఆంక్షలు మరికొంత సడలింపు

హైదరాబాద్, ఆగస్టు 13

రాష్ట్రంలోని పరిశ్రమలు, ఇతర సంస్థల విద్యుత్ వినియోగంపైగల ఆంక్షలను ఆగస్టు 15 నుండి మరికొంత సడలించటం జరుగుతుందని అధికార ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు. గతకొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్నందున ఈ నిర్ణయం చేయటం జరిగిందని తెలియజేశారు.

జాతీయ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానం నిర్వహిస్తున్న పరిశ్రమలు ఆగస్టు 15 నుండి 90 శాతం విద్యుత్‌ను వినియోగించుకోవచ్చును. ప్రస్తుతం 75 శాతం విద్యుత్‌ను మాత్రమే ఈ పరిశ్రమలు వినియోగించుకోవటానికి అనుమతివుంది. గరిష్ఠ అవసరాలలో 60 శాతం విద్యుత్‌మాత్రమే వినియోగించుకుంటున్న పరిశ్రమలు ఆగస్టు 15 నుండి 75 శాతం విద్యుత్‌ను వినియోగించుకోవచ్చును.

ఇజ్రాయిల్ నౌకల తరిమివేత

సూయజ్ ఒడ్డున ఈజిప్టు నౌకలచే

కైరో, ఆగస్టు 14

సూయజ్‌కు దక్షిణంగా (అరేబియా) వద్ద ఈజిప్టు తీరంవద్దకు రావటానికి ప్రయత్నించిన ఇజ్రాయిల్ నౌకలను ఈజిప్టునౌకలు ఎదుర్కొని తిప్పికొట్టాయని, ఇజ్రాయిల్ నౌకలు తిరుగుముఖం పట్టాయని ఈజిప్టు సైనిక ప్రతినిధి నిన్న తెలిపారు.

పెద్ద సంఖ్యలో ఇజ్రాయిల్ నౌకలు [illegible] రావడానికి ప్రయత్నించగా, వాటిని తీరంలోగల రక్షణ స్థావరాల నుండి ఈజిప్ట్ నౌకాదళాలు అడ్డగించి వెళ్ళగొట్టాయి, ఇజ్రాయిల్ నౌకలు వెనక్కిపోయాయి, పై నుండి విమానాల దాడి లేదు

అయితే ఈజిప్ట్ నష్టమేమీ లేదని ప్రతినిధి చెప్పారు.

నాలుగురోజుల క్రితమే ఈజిప్ట్, ఇజ్రాయిల్ విమానాలమధ్య ఆకాశయుద్ధం జరిగిన విషయం పాఠకులకు విదితమే.

ఇజ్రాయిల్ ప్రతినిధి ఒక ప్రకటనలో ముందుగా ఈజిప్ట్ నౌకలే కాల్పులు జరిపాయని ఆరోపించారు.

ఢాకాకు ముజిబ్ రాక

ఢాకా, ఆగస్టు 13

13 రోజులపాటు విదేశ పర్యటన జరిపిన బంగ్లా ప్రధాని ముజిబ్ నేడిక్కడికి తిరిగి వచ్చారు.

"శాంతి మా విదేశాంగ లక్ష్యం" అని విలేకరులతో ఆయన అన్నారు. ముఖ్యంగా పొరుగు దేశాలతో శాంతియుతంగా జీవించదలుచుకున్నామన్నారు.

కామన్వెల్త్ మహాసభ జయప్రదమైనదని ఆయన చెప్పారు.

శ్రీ దీక్షిత్‌తో కె. ఎల్. రావు భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 13

రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితిపై కేంద్ర విద్యుత్ శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు హోంమంత్రి శ్రీ ఉమాశంకర దీక్షిత్‌తో చర్చించారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య పథంలో పాకిస్తాన్

అధ్యక్ష, ప్రధానులుగా ఇలాహీ, భుట్టోల ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

26 ఏళ్ళ నియంతృత్వం, రాజకీయ ప్రతిష్టంభన, కల్లోలం తర్వాత పాకిస్తాన్ నేటి అర్ధరాత్రినుండి "పార్లమెంటరీ ప్రజాస్వామ్య" ప్రభుత్వ పాలన క్రిందికి వచ్చింది.

వరదలు, కరువు, తీవ్ర ఆహారపరిస్థితి మధ్యవచ్చిన ఈ చారిత్రాత్మక సమయంలో [illegible] మధ్య మూడవ ప్రధాని భుట్టో నూతన అధ్యక్షుడు ఫజల్ ఎలాహీ నేషనల్ అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేశారు

పాకిస్తాన్ 26వ స్వాతంత్ర్యదినోత్సవం నాడే ఈ మార్పు కూడా జరుగుతుంది.

నూతన రాజ్యాంగంమేరకు ఫెడరల్ పార్లమెంటరీ ప్రభుత్వము, పార్లమెంటులో రెండు సభలు ఉంటాయి. దిగువ సభను ప్రజా ప్రతినిధుల సభ అని, ఎగువ సభను సెనేట్ అని పిలుస్తారు.

పాకిస్తాన్‌కు ఎగువసభ ఏర్పడటం యిదే ప్రథమం. ఈ రాజ్యాంగం క్రింద ప్రధాన మంత్రి సర్వాధికారి. నేషనల్ అసెంబ్లీకి బాధ్యుడు. ఇస్లాం అధికార మతం.

నేటి అర్ధరాత్రితో నూతన పార్లమెంటరీ ప్రజాస్వామ్య యుగంలో పాక్ అడుగిడిందని పాక్ రేడియో చెప్పింది.

రాజ్యాంగ ఉత్సవాలు రద్దు

పాకిస్తాన్‌లో నూతన రాజ్యాంగం అమలు సందర్భంగా రేపు జరగవలసిన ఉత్సవాలను ప్రభుత్వం నేడు రద్దు చేసింది.

దేశంలోని అనేక ప్రాంతాలలో ఆహార పరిస్థితి తీవ్రంగా ఉన్నదృష్ట్యా ఈ చర్య తీసుకున్నారు.

ప్రమాణ స్వీకారోత్సవం పది నిముషాలలో ముగిసింది. భారత కాలమాన ప్రకారం అర్ధరాత్రి 11-45కు ఉత్సవం ప్రారంభమైంది

శాశ్వత రాజ్యాంగానికి ప్రారంభోత్సవం సందర్భంగా ఇస్లామాబాద్‌లో 31 సార్లు, ప్రాంతీయ రాజధానులైన కరాచి, క్వెట్టా, లాహోర్ పెషావర్‌లలో 21 సార్లు ఫిరంగులు ప్రేల్చారు.

ఇలాహీ ఆరోపణ

కొత్తగా అధ్యక్షుడైన ఇలాహీ ప్రసంగిస్తూ పాక్ యుద్ధ ఖైదీలను భారత్‌లో నిర్బంధించటం జెనీవా ఒప్పందానికి విరుద్ధమని ఆరోపించారు. యుద్ధ ఖైదీల విడుదలకు భుట్టో కృషిని ప్రశంసించారు

శ్రీ గిరి అభినందనలు

సౌహార్దత, పరస్పర అవగాహనలు పెంపొందించుకోవడం ద్వారా మన రెండు దేశాల మధ్య సమస్యలను పరిష్కరించుకొని, ఈ ఖండంలో సుస్థిర శాంతిని ప్రతిష్ఠించుకోవచ్చును, మన కర్తవ్యం పూర్తిగా మన ప్రజల సంక్షేమం కొరకే కేంద్రీకరించగలుగుతాము" అన్న ఆశాభావాన్ని రాష్ట్రపతి శ్రీ గిరి, పాక్ నూతన అధ్యక్షుడికి పంపిన అభినందన సందేశంలో వ్యక్తపరిచారు.

చర్చల ద్వారా మన ఉమ్మడి సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన ప్రతిపాదించారు.

శ్రీమతి గాంధీ అభినందనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

పాకిస్తాన్ ప్రధానిగా భుట్టో ఎన్నికయిన సందర్భంగా ఆయనను అభినందిస్తూ భారత ప్రధాని శ్రీమతి గాంధీ నేడు సందేశం పంపారు.

రెండు దేశాలమధ్య సుహృద్భావం, అవగాహనవల్ల సమస్యలు పరిష్కారం కాగలవని, ఉపఖండంలో శాంతిస్థాపన జరగగలదని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆగస్టు 18 నుండి ఢిల్లీలో భారత-పాక్ ప్రతినిధుల చర్చలు ప్రారంభం కానున్న దృష్ట్యా ఈ సందేశానికి ప్రాముఖ్యత మరింత హెచ్చింది.

బండోద్కర్ అంత్యక్రియలు

పనాజి, ఆగస్టు 13

గతరాత్రి గుండెపోటుతో మరణించిన గోవా ముఖ్యమంత్రి శ్రీ దయానంద బండోద్కర్ అంత్యక్రియలు నేడు జరిగాయి. అంత్యక్రియలకు వేలాది ప్రజలు హాజరయ్యారు.

మంగళగిరిలో 25 బస్తాల బియ్యం అమ్మకం

మంగళగిరి, ఆగస్టు 13

ఈరోజు యిక్కడి కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుముందు దాదాపు 60 మంది ప్రజలు ఊరేగింపుగా వెళ్ళి ధనలక్ష్మి రైస్‌మిల్లువద్ద గంటసేపు కిలో బియ్యం రూపాయికి అమ్మాలని పికెటింగు జరిపారు. కాని ఆ మిల్లులో నిల్వలు లేనందున ఈదెర్ల అప్పారావు రైసుమిల్లువద్ద ఆందోళన చేశారు.

అక్కడ 25 బస్తాల బియ్యాన్ని కిలో రూపాయికి అమ్మించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, యువజన సమాఖ్య కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

మధుర నూనెశుద్ధి కర్మాగార స్థాపనకు ప్రత్యేక ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ముఖ్యకార్యక్రమం క్రింద మధుర నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పటాన్ని కొయాలి నూనెశుద్ధి కర్మాగారాన్ని విస్తృతపరచే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వశాఖ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది.

మధుర నూనెశుద్ధి కర్మాగారాన్ని నెలకొల్పేందుకు రు. 218.9 కోట్లు, కొయాలి కర్మాగారం విస్తృతం చేసేందుకు రు. 28.08 కోట్లు ఖర్చవుతుంది.

వాటర్‌గేట్‌పై ఒకటి రెండు రోజుల్లో నిక్సన్ సమాధానం

వాషింగ్టన్, ఆగస్టు 14

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ వాటర్ గేట్ కుంభకోణం విషయంలో తన సమాధానాన్ని బుధవారంనాడు గాని, లేదా గురువారంనాడు గాని టెలివిజన్‌లో ప్రసంగంలో వెలువరిస్తారని వైట్‌హౌస్ వర్గాలు నేడు తెలిపాయి.

నిక్సన్ చెప్పే సమాధానాన్ని అనేకవారాలుగా [illegible] న్యాయవాదుల బృందం తయారు చేస్తున్నది.

స్పెయిన్ విమానప్రమాదం: 90 మంది దుర్మరణం

మాడ్రిడ్, ఆగస్టు 13

వాయువ్య స్పెయిన్‌లోని లాకొరునాలో నేడొక విమానం దట్టమైన పొగమంచులో కూలిపోగా 90 మంది మరణించారని ఎ. పి. విలేకరి తెలిపారు

మాడ్రిడ్ నుండి వెళ్ళిన విమానం లాకొరునా విమానాశ్రయంలో దిగబోయే ముందే ఈ దుర్ఘటన జరిగింది.

విమానంలోని 79 మంది ప్రయాణీకులు, ఆరుగురు సిబ్బంది సభ్యులు మరణించారని విమానాశ్రయ అధికార్లు తెలిపారు. విమానం కూలిపోయినపుడు విమానాశ్రయానికి 8 కిలోమీటర్ల దూరంలో వున్న 6 గురు వ్యక్తులు చనిపోయారని యూరోపా న్యూస్ ఏజెన్సీ తెలిపింది.

ఇలెందు బొగ్గు గని కార్మికుల సమ్మె నోటీసు

ఇల్లెందు, ఆగస్టు 14

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (బ్రాంచి ఇల్లెందు) కాలరీస్ వర్కర్స్ తమ కోర్కెలు పరిష్కారం కానిచో ఈనెల 27వ తేదీనుండిగాని, తర్వాత, తమకు వీలైనప్పటి నుండి సమ్మె చెయ్యాలని నిర్ణయించుకుని, మేనేజిమెంటుకు సమ్మె నోటీసు యిచ్చారు.

ఆ నోటీసులో యీ క్రింది కారణాలు తెలియజేశారు:

ఈ డివిజన్‌లో పిల్లర్ల ఆదాయాల అభివృద్ధికి ఆరు నెలలుగా మేనేజిమెంటు ఎట్టి శ్రద్ధ తీసుకోవటంలేదు. ఆ రోజు కారోజు పనులు ఆదాయాలు తగ్గిపోతున్నాయి.

ఈ సందర్భంగా రాయబారం పెట్టినా ప్రయోజనం లేకపోయింది.

ఇంతకాలం పరిస్థితులను మెరుగుపరుస్తామని చెబుతూ వచ్చారే గాని, ఎట్టి చర్యా తీసుకోలేదు.

రవాణా పెంచుటకు తగిన లారీలు లేకపోవటం, డ్రిల్లింగ్ యంత్రాల కొరత, ఉత్పాదన సాధనాలు లేకపోవటం వల్ల పిల్లర్ల ఆదాయాలు దెబ్బతిని పోతున్నాయి

అధికారులు తమ విధులపట్ల వహిస్తున్న నిర్లక్ష్యమే యిందుకు కారణమనేది స్పష్టం అవుతోంది.

వివాదం పరిష్కారానికి మా కృషి విఫలమైంది. మేనేజిమెంటు సమాధానం అసంతృప్తికరంగా వుంది. అందుచేత యీనెల 27వ తేదీనుండి ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకొనవలసిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

పెండింగ్ లారీల సంఖ్య పెంచాలి. ప్రస్తుతం రొటేషన్‌పై తిప్పుతున్న 6 ట్రక్కులను, 10 ట్రక్కులకు పెంచాలి.

ప్రస్తుతంవున్న పాత డ్రిల్లింగ్ మిషన్ల స్థానే కొత్త మిషన్లను ఏర్పాటు చెయ్యాలి

తొట్టెల సంఖ్య పెంచి, మంచి తొట్టెలు సరఫరా చెయ్యాలి.

1913 జనవరి నుండి బొగ్గు పిల్లర్ల ఆదాయాలు దెబ్బతినిపోయిన దృష్ట్యా, అప్పటినుండి వారి ఆదాయాలు పెంచాలి.

జీవితభీమా ఉద్యోగుల ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 14

తమ కోర్కెలను వెంటనే పరిష్కరించాలని డిమాండు చేస్తూ నేడు జీవితభీమా సంస్థ ఉద్యోగులు భోజన విరామ సమయంలో జీవితభీమాసంస్థ డివిజనల్ కార్యాలయం 'జీవన్ ప్రకాష్' ముందు ప్రదర్శన జరిపారు.

రాష్ట్రపతి

(1వ పేజీ తరువాయి)

అభిప్రాయం వ్యక్తపరిచారు.

ధరల పెరుగుదలను నిరోధించేందుకు కంట్రోలు మార్కెట్లు, వినియోగదారుల సహకార సంస్థలు, చౌక ధరల డిపోలు ద్వారా పరిష్కరించాలని సమర్థవంతమైన పంపిణీ యంత్రాంగం అవసరమని పేర్కొన్నారు.

దేశంలోని ప్రతి పట్టణంలోను ప్రతి పల్లెలోను "పౌరకమిటీలు" ఏర్పాటు చేయాలని ఆ కమిటీలు చట్టబద్ధ అధికారులకు సహకరించాలని రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు.

అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉండాలని అత్యవసర నిల్వల్ని ఏర్పాటుచేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.

ధరలు ముఖ్యంగా అత్యవసర వస్తువుల ధరలు నిరవధికంగా పెరిగిపోవడంతో ఇది మన ప్రధాన సమస్యల్లో ఒకటైంది

ప్రజలలో అన్నివర్గాలవారిపైన ధరల ప్రభావం పడతాయి, ముఖ్యంగా స్థిరమైన ఆదాయాలు వచ్చేవారు, పేదప్రజలకు హెచ్చు యిబ్బందులు కల్గిస్తుంది అని రాష్ట్రపతి చెప్పారు.

పట్టణాలలోను, పల్లెలోను ఎక్కడైనా సరే కమిటీలు పరిపాలనలో అధికార్లతో ఒకవేళ వైఫల్యాలు, అనారోగ్యకరవిధానాలు అవినీతి, లంచగొండితనం, బంధుప్రీతి, కులతత్వం వంటి అన్యాయాలు [illegible] చేయాల్సిందిగా రాష్ట్రపతి పిలుపు నిచ్చారు. [illegible] రాష్ట్రపతి పేర్కొన్నారు.

శాస్త్ర, సాంకేతిక విషయాలపై సలహా కమిటీ

రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 14

శాస్త్ర సాంకేతిక విషయాల్లో ప్రభుత్వానికి సలహా యిచ్చేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ కమిటీకి విద్యాశాఖ నిర్వాహకులు, గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరీన్ చైర్మన్‌గా వుంటారు.

వర్తమాన ప్రణాళికలను రూపొందించడంలో శాస్త్ర, సాంకేతిక రంగాల పురోగతికి సంబంధించిన ముఖ్యమైన విషయాలపై శాస్త్ర, విద్యా, పారిశ్రామిక నేతలతో చర్చించి ప్రభుత్వానికి సలహాలివ్వడం ఈ కమిటీయొక్క ప్రధాన ఉద్దేశ్యం.

వ్యవసాయ ఉత్పత్తి, ఆరోగ్య ప్రమాణాల పెంపు, దేశీయ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి లక్ష్యంగా శాస్త్ర సాంకేతిక పరిశోధనా పరిశీలనను అనుసంధించేందుకు ఈ కమిటీ ఏక విధానాన్ని రూపొందించుతుంది.

ప్రభుత్వ, ప్రతిష్ఠితం, ప్రభుత్వ సహకారంతో నడిచే సంస్థలు, శాస్త్ర సాంకేతిక సంస్థలు, వృత్తి సంస్థల మధ్య సహకారాన్ని, సమన్వయాన్ని యీ కమిటీ అభివృద్ధి చేస్తుంది.

ఈ కమిటీలో యీ క్రిందివారు సభ్యులుగా వున్నారు.

ప్రొఫెసర్ ఎస్. భగవంతం, డాక్టర్ ఆ. గోపాలరావు, ప్రొఫెసర్ కపర్ది, డాక్టర్ గోపాలన్, ప్రొఫెసర్ అండ్ అలీ, ప్రొఫెసర్ రామచంద్రరావు, ప్రొఫెసర్ కృష్ణమాచార్యులు, ప్రొఫెసర్ రాధాకృష్ణన్, ప్రొఫెసర్ టి. వి. అవధాని, ప్రొఫెసర్ ఎ. సుందర రామారావు, శ్రీ బాబ్జిప్రసాద్.

పెద్దాపురంలో 56 క్వింటాళ్ళ బియ్యం అమ్మకం

పెద్దాపురం, ఆగస్టు 14

కిలో రూపాయి చొప్పున ఈనెల 12, 13 తేదీల్లో 56 క్వింటాళ్ళ బియ్యాన్ని కమ్యూనిస్టు కార్యకర్తలు, స్థానిక పెద్దలు పేద ప్రజలకు అమ్మకం జరిగింది.

రానున్న పక్షం రోజుల్లో అమ్మకానికై కిలో 1.80 చొప్పున 160 క్వింటాళ్ళ బియ్యాన్ని సేకరించారు.

ఈ బియ్యాన్ని కిలో రూపాయి చొప్పున అమ్మడం జరుగుతుంది.

ఈ అమ్మకం వలన వచ్చే నష్టాన్ని పెద్దాపురంలోని వర్తకులు, రైతులు, మార్వాడీలు విరాళం రూపంగా భరిస్తారు.

ఈ అమ్మకాలను కమ్యూనిస్టు కార్యకర్తలు, యితర పెద్దలు పర్యవేక్షిస్తున్నారు.

పలాయనానికి లాన్‌నాల్ సన్నాహాలు

నగరాన్ని ఖాళీ చేయాలని, దౌత్య ప్రతినిధులకు సిహనౌక్ విజ్ఞప్తి

టోక్యో, ఆగస్టు 13

కాంబోడియా కీలుబొమ్మ ప్రభుత్వ అధ్యక్షుడు లాన్‌నాల్, ప్రధాని సిరిక్‌మాటక్, ఇన్‌తామ్‌లను నాంపెన్ నుండి [illegible] తరలించటానికి రెండు విమానాలను రాత్రింబవళ్ళు సర్వసన్నద్ధంగా ఉంచుతున్నారని పదవీచ్యుతుడైన రాజు సిహనౌక్ నిన్న ప్యాంగ్‌యాంగ్ (ఉత్తరకొరియా)లో వెల్లడించారు.

ప్రస్తుత పరిస్థితుల్లోనే నాంపెన్‌లో తాను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయదలచుకున్నానని సిహనౌక్ తెలిపారు.

తమకు నాంపెన్ [illegible] కీలుబొమ్మ ప్రభుత్వ నాయకులకు తెలుసు. అందుకే "ఫ్రాన్స్, హాంకాంగ్, థాయ్‌లాండ్‌లలో తలదాచుకునేందుకు" [illegible] పారిపోతున్నారు అని ఆయన చెప్పారు.

నాంపెన్ శివార్ల విముక్తి

గత జూలై నుండే నాంపెన్ శివార్లలో విశాల ప్రాంతాల విముక్తిని తమ సేనలు ప్రారంభించాయన్నారు. అప్పటినుండి రాజధానిలోని విముక్త ప్రాంతాలపై అమెరికా వైమానిక దళం దాడులు చేసిందని చెప్పారు.

మృత్యుప్రాయమైన నాంపెన్ ప్రభుత్వానికి అమెరికా, దక్షిణ వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వాలు సాయం చేయవచ్చు గాని, తిరుగులేని అంతిమ విజయాన్ని [illegible] అని సిహనౌక్ చెప్పారు.

ఇజ్రాయిల్‌పై తీవ్ర ఆంక్షలకు డిమాండ్

భద్రతా సంఘంలో లెబనాన్ చే

బీరూట్, ఆగస్టు 14

బీరూట్ విమానాశ్రయంపై ఒక అరబ్ విమానాన్ని ఇజ్రాయిల్ నిర్బంధించిన సంఘటన దృష్ట్యా ఇజ్రాయిల్‌పై తీవ్రమైన చర్య చేపట్టాలని లెబనాన్ భద్రతా సంఘాన్ని నిన్న డిమాండ్ చేసింది

అరబులు, హెచ్చరికలతో నిరుపయోగమని కఠినమైన చర్య చేపట్టాలని లెబనాన్ ప్రతినిధి ఎడ్‌వార్డ్ ఘొర్రా, [illegible] ఆంక్షలు విధించాలని ఆయన కోరినట్టు యు. పి. ఐ. ప్రకటించింది.

ఈ నెలలో భద్రతా సంఘం అధ్యక్షుడుగా అమెరికా ప్రతినిధి జాన్‌స్కాలి ఉన్నారు. ఇజ్రాయిల్ [illegible] పూర్తిగా సమర్థించాలని [illegible] అన్నారు.

15 దేశాల ప్రతినిధులున్న భద్రతా సంఘంలో [illegible], ఇంకా తీర్మానమేదీ రూపొందించబడలేదు.

బాగ్దాద్ వెళుతున్న ఇరాక్ ఎయిర్‌వేస్ విమానాన్ని శుక్రవారం రాత్రి యుద్ధ విమానాలు దారి మధ్యలో అటకాయించి ఇజ్రాయిల్ విమాన స్థావరానికి బలవంతాన మళ్ళించాయి. విమానంలో పాలస్తీనా విముక్తి పోరాటం నాయకుడు ఉన్నాడని [illegible] ఇజ్రాయిల్ ఈ విధంగా చేసింది. ప్రయాణీకులందరినీ రెండు గంటలపాటు ప్రశ్నించి ఆ తరువాత విడిచిపెట్టింది.

ఈ ఘటనలో ఇజ్రాయిల్, [illegible] ప్రభుత్వ విధానంగా చేపట్టి ఉన్నదని, అని లెబనాన్ ప్రతినిధి భద్రతా సంఘంలో తెలిపారు.

అరబ్‌దేశాల ఖండన

ఇజ్రాయిల్ చర్యను ఖండిస్తూ భద్రతా సంఘంలోని అరబ్ దేశాలు ఒక తీర్మానాన్ని రూపొందించి ఇతర దేశాల ప్రతినిధులకు అందజేశారు.

ఈ విషయమై చర్చించేందుకు భద్రతా సంఘం అత్యవసర సమావేశం నేడు ఏర్పాటు చేయాలని కోరినట్లు టాస్ వార్తాసంస్థ తెలిపింది. సంఘ సభ్యులు అనధికారంగా ముందు ప్రాథమిక సంప్రదింపులు జరిపినట్టు డి. పి. ఎ. తెలుపుతోంది

ఇరాక్ డిమాండ్

భద్రతా సంఘానికి ఇరాక్ ఒక లేఖ వ్రాస్తూ "ఈ వైమానిక చర్యవల్ల అంతర్జాతీయ పౌర విమానయానానికి ఇజ్రాయిల్ చేష్ట ఎంత ప్రమాదకరంగా ఉన్నదీ ధ్వనవడుతున్నదని పేర్కొన్నది.

ఇలాంటి దురాగతాలు తరచుగా, అంతర్జాతీయ దారిదోపిడీలను అంతర్జాతీయ [illegible] అక్రమంగా ఏర్పడ్డ యూదు దురహంకార పాలకుల ధాటికి హెచ్చుతున్న అరాచక చర్యలను అంతం మొందించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి, అని ఇరాక్ డిమాండ్ చేసింది

ఆర్. టి. సి ఉద్యోగుల ధర్నా

హైదరాబాద్‌లో

హైదరాబాద్, ఆగస్టు 13

యాజమాన్య వైఖరికి నిరసనగా నగర ఆర్. టి. సి. ఉద్యోగులు డివిజనల్ కంట్రోలర్ ఆఫీసుముందు [illegible] ప్రదర్శన జరిపి, ధర్నా జరిపారు.

శివన్ ప్రసాద్ (ఎ. పి. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షుడు) శ్రీ ఎ రాములు (ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. యూనియన్ కార్యదర్శి) ఉద్యోగుల నుద్దేశించి ప్రసంగించారు.

ఢిల్లీవిద్యుత్ ఉద్యోగుల ప్రత్యక్ష కార్యాచరణ ఉపసంహరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 14

ఢిల్లీ విద్యుత్ ఉద్యోగులు ప్రత్యక్ష కార్యాచరణను నేడు ఉపసంహరించుకొన్నారు.

ఆందోళన చేస్తున్న ఉద్యోగుల కోర్కెలపై యాజమాన్యంతో ఒప్పందం కుదిరింది.

జగ్గయ్యపేటలో బియ్యం అమ్మకం

జగ్గయ్యపేట, ఆగస్టు 13

ఈనెల 8 వ తేదీన జగ్గయ్యపేటలో అధికధరల వ్యతిరేక ప్రదర్శన జరిపిన కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీయుతులు చింతా పెద వెంకటేశ్వర్లు, పర్వతయ్య, [illegible] వెంకటేశ్వర్లు బియ్యం సేకరణకు పూనుకున్నారు.

దాదాపు 100 బస్తాల బియ్యాన్ని సేకరించి 8 వ తేదీ నుండి పంపిణీని ప్రారంభించారు. ప్రజలు క్యూలో నిలబడి కిలో బియ్యం రూపాయి చొప్పున ఒక్కొక్కరు రెండు కిలోల బియ్యం తీసుకుపోతున్నారు. ఈనెల 15 వ తేదీవరకు బియ్యం అమ్మకం కొనసాగుతున్నది.

15 వ తేదీ తర్వాత ఒక కిలోబియ్యం రూపాయికి అమ్మించాలని కోరుతూ బాకీదారులకు ఒక మెమోరాండం సమర్పించాలని నిర్ణయం తీసుకున్నారు.

ప్రస్తుతం ప్రతిరోజు 10 నుండి 15 బస్తాల బియ్యం పంపిణీ జరుగుతుంది.

దీనా బ్యాంకు దోపిడి దార్ల పట్టివేత

నాసిక్, ఆగస్టు 14

నిన్న యిక్కడి [illegible] రు 1 లక్ష దీనా బ్యాంకు నుండి దోపిడిచేయబడింది.

దోపిడి జరిగిన గంటలోపల పోలీసులు దోపిడిదార్లను అరెస్టు చేసి, డబ్బును స్వాధీనపరచుకున్నారు.

నిక్సన్ ప్రతిష్ఠకు శాశ్వతమైన మచ్చ

వాటర్ గేట్ పై అభిప్రాయ సేకరణ

బోస్టన్, ఆగస్టు 11

వాటర్‌గేట్ కుంభకోణం నిక్సన్ ప్రతిష్ఠకు శాశ్వతమైన మచ్చగా ఉంటుందని [illegible] అమెరికా పార్లమెంటు సభ్యులు అభిప్రాయ పడుతున్నట్లు క్రిస్టియన్ సైన్స్ మానిటర్ పత్రిక తెలుపుతున్నది.

ఆ పత్రిక 193 మంది అమెరికా పార్లమెంటు సభ్యులతో వాటర్ గేట్ వ్యవహారంపై అభిప్రాయ సేకరణ జరిపింది. అందులో 95 మంది డెమోక్రాట్లు, 98 మంది రిపబ్లికన్లు ఉన్నారు.

విశాలాంధ్ర
పాఠకులకు
రచయితలకు
ప్రకటన కర్తలకు
ఏజెంట్లకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

సాహిత్య విమర్శ

(3 వ పేజీ తరువాయి)

[illegible] విరోధ సాహిత్యంకంటే [illegible] వ్యవస్థ [illegible] సాంఘిక సంస్కరణలు [illegible] మారాలి. [illegible] లౌకిక కారణాలు అన్వేషించాలి. లౌకిక పునాదిని మార్చగలగాలి.

ఈ నాటి సమాజంలో అన్ని అభివృద్ధి [illegible] ప్రతి వస్తువూ [illegible] మనుష్యుల రాకపోకలకు [illegible] అభ్యుదయ సాహిత్య [illegible] చెప్పారు.

[illegible] మొదట పరిశీలించవలసింది ఒక రచనగాని, ఒక కళ గాని యెలాంటి సాంఘిక ప్రయోజనం కలిగి వుంది అని. మార్క్సిస్టు అవగాహన గల విమర్శకులు యీ పని చెయ్యవలసిన ముఖ్యమైన కృషి [illegible] సాహిత్య విమర్శనాత్మక దృష్టి పెంపొందాలి.

విశాలమైన స్వేచ్ఛ

[illegible]

జాతీయ విముక్తి పోరాటాలకు

అభ్యుదయ రచయితల సమరశీల సంఘీభావం

గుంటూరు మహాసభ తీర్మానాలు

గుంటూరు, ఆగస్టు 13

సామ్రాజ్యవాదాన్ని గురించి ప్రపంచ వ్యాపితంగా జరుగుతున్న జాతీయ విముక్తి పోరాటాలకు ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ప్రథమ మహాసభ తన సమరశీల సంఘీభావాన్ని ప్రకటించింది. ఇంకా అనేక సమస్యలపై ఈ క్రింది తీర్మానాలు చేసింది:

అధిక ధరల వ్యతిరేకోద్యమం — అవసరం

ఇటీవలి కాలంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల విధానాల [illegible] అభ్యుదయ రచయితల సంఘం [illegible] డిమాండు చేసింది.

రాష్ట్ర సమైక్యత

[illegible]

సంతాన తీర్మానం

[illegible]

వ్యావహారిక భాష

[illegible]

విముక్తి ఉద్యమంపట్ల సౌహార్దం

[illegible]

శాంతి, ఆఫ్రో-ఆసియా మహాసభలకు సౌహార్దం

మాస్కోలో జరగనున్న అంతర్జాతీయ శాంతి శక్తుల మహాసభకు, [illegible] ఆఫ్రో - ఆసియా రచయితల మహాసభకు తన సౌహార్దాన్ని ప్రకటించింది.

నిర్బంధ, విశేషాల పట్ల నిరసన

[illegible]

నక్సలైట్లకు విజ్ఞప్తి

[illegible]

ప్రతినిధులు

[illegible]

ఆహ్వాన సంఘం [illegible]

[illegible] 8 గురు, కథా రచయితలు 11 మంది విమర్శకులు 16 గురు ప్రతినిధులుగా హాజరైనారు [illegible] మంది వున్నారు.

బహిరంగ సభ

12వ తేదీ సాయంత్రం మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో జరిగిన బహిరంగ సభకు [illegible] శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రముఖ అభ్యుదయ కవి శ్రీ గజ్జెల మల్లారెడ్డి ప్రారంభంలో స్వీయ కవితను చదివారు.

శ్రీ గంగినేని తమ ప్రసంగంలో [illegible] రచయితలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

అభ్యుదయ రచయితల సంఘం [illegible] అని స్పష్టీకరించారు.

[illegible]

భీమవరంలో కమ్యూనిస్టు కార్యకర్తల కృషి

భీమవరం, ఆగస్టు 13

[illegible] 10 మీటర్ల [illegible] రు. 1.20 పైసల [illegible] జరిగింది.

[illegible]

కరువు రాష్ట్రాలకు అదనపు సాయం

లోక్‌సభలో డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 13

వరదలు, కరువు, అనావృష్టికి గురైన రాష్ట్రాలకు ప్రత్యేక [illegible] లోక్‌సభలో [illegible] సభ్యులు డిమాండ్ చేశారు.

1973 - 74 అనుబంధ పద్దులపై జరిగిన చర్చలో పాల్గొంటూ సభ్యులు [illegible] కోరారు.

[illegible] మాట్లాడుతూ [illegible] రాష్ట్రాలకు ప్రత్యేక సహాయాన్ని [illegible] అన్నారు.

[illegible]

కాంగ్రెస్ సభ్యులు [illegible] రాష్ట్రాలకు అదనపు సహాయం అందజేయాలి అన్నారు.

అంతర్జాతీయ విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

దేశంలోని నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలలో భద్రతా ఏర్పాట్లను [illegible] ఒక కమిటీని ఏర్పాటు చేస్తారు.

పౌరవిమానయాన శాఖ మంత్రి శ్రీ కరణ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

కమిటీలో పౌరవిమానయాన శాఖ, భారత అంతర్జాతీయ విమానాశ్రయాల సంస్థ, ఎయిర్ ఇండియా, ఇండియన్ ఎయిర్ లైన్స్, తదితర సంస్థల ప్రతినిధులు వుంటారు.

ధరల స్థిరీకరణ

15 మంది కాంగ్రెస్ యం. పి. ల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 13

గత ఏప్రిల్ 15 వ తేదీనాటి స్థాయిలో ధరలను స్థిరీకరించాలని 15మంది కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు నేడు సూచించారు.

[illegible]

ప్రకటనపై శ్రీయుతులు ఎ. పి. శర్మ, [illegible] సింగ్, చంద్రికా ప్రసాద్, [illegible] రెడ్డి, ఆర్. వి. స్వామినాథన్, శ్రీ డి. డి. [illegible] సంతకాలు చేశారు.

ప్రాతినిధ్య ప్రభుత్వ పునరుద్ధరణ ఆవశ్యకత

శ్రీ పెండేకంటి

కర్నూలు, ఆగస్టు 1[illegible]

రాష్ట్రంలో ఈ సంవత్సరం అక్టోబరు నాటికి ప్రాతినిధ్య ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం అవసరమని [illegible] పార్లమెంటు సభ్యులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య నేడిక్కడ విలేకరులకు తెలియజేశారు.

[illegible]

రాష్ట్రపతి పాలనను విధించిన అనంతరం [illegible] అధికారులు [illegible] ప్రవర్తిస్తున్నారని చెప్పారు.

కేంద్రం చే 12 వందల స్కాలర్‌షిప్‌లు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

[illegible] 1200 స్కాలర్‌షిప్‌లు [illegible] కేంద్రం [illegible] విద్యాశాఖ డిప్యూటీమంత్రి శ్రీ [illegible] నేడు లోక్‌సభకు తెలియజేశారు.

[illegible] స్కాలర్‌షిప్‌లు [illegible] చెప్పారు.

[illegible]

స్కాలర్‌షిప్‌లు మంజూరు చేసేందుకు [illegible] విద్యార్థులను ఎంపిక చేస్తారు.

[illegible] స్కాలర్‌షిప్‌లు [illegible] పుంటాయి. [illegible] తల్లిదండ్రుల పిల్లలకు ఈ స్కాలర్‌షిప్‌లు వర్తించవు.

ఎస్. వి. రామారావు వివాహం

విజయవాడ, ఆగస్టు 13

ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ ఎస్. వి. రామారావు గత శనివారం అమెరికాలో డాక్టర్ సుగుణను పెళ్ళిచేసుకున్నారు.

ఆమె ఆంధ్రా యూనివర్శిటీ పెన్మాన్షిప్ ప్రొఫెసర్ శ్రీ పి. వెంకటరావు కుమార్తె. శ్రీ రామారావు ప్రస్తుతం అమెరికాలోని [illegible] యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

విచ్ఛిన్నకరశక్తులపై ఐక్య పోరాటం

— శ్రీమతి గాంధీ

న్యూఢిల్లీ, ఆగస్టు 13

మళ్ళీ తలఎత్తుతున్న విచ్ఛిన్నకరశక్తులకు వ్యతిరేకంగా ప్రజలు విభేదాలు మరచి ఐక్యంగా పోరాడాలని ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ అన్నారు.

అఖిల భారత స్వాతంత్ర్య పోరాట యోధుల సదస్సులో ఆమె ప్రసంగించారు. సమాజంనుండి మతతత్వ, కులతత్వశక్తులను తుడిచిపెట్టకపోతే దేశంలోని ఆర్థిక సమస్యలను కర్తవ్యదీక్షతో పరిష్కరించలేమన్నారు. ప్రస్తుత ఆర్థిక ఇబ్బందులు తాత్కాలికమైనవేనని, వీటిని అధిగమించ వచ్చునని చెప్పారు.

స్వాతంత్ర్య పోరాట యోధుల సదస్సు ఒకటి జరిగేందుకు గత కాలంలోనే రాజధానిలో రెండు ఎకరాలనల్ల శ్రీమతి గాంధీ విరాళం ప్రకటించారు.

స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనని వారికి పింఛను పథకం వర్తించకుండా చూడాలని, ఆ విషయంలో అర్హత గల వారిని నిర్ణయించాలని అన్నారు.

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

నాణ్యము! మన్నిక!! గ్యారంటీ!!!

సరిక్రొత్త నాణ్యమైన వస్త్రములు

క్రొత్త స్టాకులు క్రొత్త డిజైనులు క్రొత్తరంగులు

★ బొంబాయి, హైదరాబాద్, కలకత్తా, మద్రాసు, అహమ్మదాబాద్‌ల నుండి 100% టెరిలిన్ షర్టింగులు, సూటింగులు, ఫ్యాన్సీ టెరివాయిల్సు, జార్జెట్సు, షిఫాన్, బ్రాసో, నైలెక్స్ బ్రాసో సరిక్రొత్త డిజైను చీరలు.

★ గుంటూరు, మాధవరం, వరయూర్, మధుర, కోయంబత్తూరు, వెంకటగిరి, కంచి, గద్వాల్, ఉప్పాడ, కాటన్, జరీ బోర్డరు చీరల రకములు.

★ కంచి, ఆరణి, తంజావూరు, బెంగుళూరు, ధర్మవరం, బెనారస్ నుండి పట్టుచీరలు ఇప్పుడే క్రొత్త స్టాకులు వేలకొలదిగా తెప్పించినాము

ఆకర్షణీయమైన డిజైనులు, కంటికి యింపైన తళ తళలాడే రంగులు, అచ్చెరువు గొలిపే డిజైనులలో ప్రింటుపాప్లినులు, రూబియా లాన్స్ సరసమైన ధరలలో లభించును.

ఆంధ్రదేశమునందు మిక్కిలి పెద్దది అయిన రిటైల్ బట్టలషాపు!

శ్రావణమాసము పండుగలకు, వివాహాది శుభకార్యములకు
నాణ్యమునకు, గ్యారంటీకి ప్రసిద్ధిచెందిన మా షాపుకు
దయచేసి మీకు నచ్చిన మంచివస్త్రములను ఎన్నుకొనండి

క్రొత్త స్టాకులనుండి మీకు కావలసిన వస్త్రములను కొనుటవలన
మీకు అనేకవిధములయిన లాభములు కలవు.

కొద్దిపాటి ధర తక్కువకొరకు దయచేసి నాణ్యముతక్కువ రకములు కొనకండి.

ఫోన్స్: 77052, 73467

లక్ష్మీ జనరల్ స్టోర్సు

పేరుగాంచిన అత్యాధునిక రిటైల్ బట్టల షో రూం

బిసెంటు రోడ్: — గవర్నరుపేట — విజయవాడ-2

గుంటూరులో
డి. 16-8-73 గురువారం
శ్రీ [illegible] 80 వ సంవత్సరపు [illegible]
ఉరుసు
[illegible]

భారత ప్రభుత్వం
కేంద్ర భూగర్భ జల బోర్డు
దక్షిణ విభాగం - హైదరాబాద్.

ఒక ఎస్. టి. డ్రైవర్ కావలయును. ఉద్యోగం తాత్కాలికం. జీతం: రు. 110-3-139, దీనికితోడు మామూలు అలవెన్సులు కూడా యివ్వబడతాయి.

అర్హతలు: తప్పని సరి: (1) డీజిల్ అండ్ పెట్రోల్ [illegible] నడపటంలో కనీసం 5 సంవత్సరాల అనుభవము; (2) [illegible] (3) మోటారు [illegible] (4) హిందీ, ఇంగ్లీషు మాటాడ [illegible]

అభిలషణీయం: మెట్రిక్, లేదా దానితో సమానమైనది.

వయస్సు: 21 - 30 సంవత్సరాలు.

దరఖాస్తుతోపాటు (1) పేరు [illegible] (2) విద్యార్హతలు (3) అనుభవం (4) పుట్టిన తేదీ (5) చిరునామా (6) [illegible] వివరాలతో [illegible] డైరెక్టర్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్, సదరన్ డివిజన్, 3-6-291, హైదర్‌గూడ, హైదరాబాద్ - 500001 కు 31-8-1973 లోగా చేరవచ్చు.

davp 380 (79) 73

ఏం చెయ్యాలి?

[illegible]

కొత్త నాణాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ఈ సంవత్సరం స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా రు. 20 లు, రు. 10లు, 50 పైసల కొత్త నాణాలను విడుదల చేస్తారు.

రు. 20, రు. 10 నాణాలలో 50 శాతం వెండి, 40 శాతం రాగి, 5 శాతం నికెల్, 5 శాతం జింక్ వుంటాయి. 20 రూపాయల నాణెం, 30 గ్రాములు, 10 రూపాయల నాణెం 22.5 గ్రాముల బరువు వుంటాయి. 20, 10 రూపాయల నాణాలను [illegible]

స్వాతంత్ర్య
దినోత్సవ
శుభాకాంక్షలు

ఫోన్: 388, Res: 619 Grams: METAL HOUSE
మద్ది వెంకటేశ్వరరావు,
ముచ్చనపల్లి నరసింహారావు
ఇత్తడి, రాగి, పాత్ర సామాగ్రి, టోకు, చిల్లర వ్యాపారం
గుండువారి వీధి • • రాజమండ్రి-1

దుర్గా స్టెయిన్‌లెస్ స్టీల్ స్టోర్స్,
పేరు పొందిన అన్ని ట్రేడ్ మార్కుల
స్టెయిన్‌లెస్ స్టీల్ సామాగ్రి, టోకు, చిల్లర వ్యాపారం
గుండువారివీధి :: రాజమండ్రి-1

ఫ్యాక్టరీ Phone: 408
శ్రీ రాజా మెటల్ ఇండస్ట్రీస్
[రిజిష్టరు]
బుల్స్ బ్రాండ్
గ్రాఫైట్ మూసలు, ఇత్తడిపోత,
రేకు సామాగ్రి తయారీ
ఇండస్ట్రియల్ ఏరియా • • రాజమండ్రి-3

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రాఘవాచారి, ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్ (ప్రింటర్స్), విజయవాడ-520004 R. N. 1138/57

ఆనాటికీ ఈనాటికీ మంచినీ ధర్మాన్ని నమ్ముకుని నిజాయితీగా నిలబడ్డ ఏకైక నాయకుడు!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

నేడే చూడండి!
ఉదయం ఆటతో ప్రారంభం

పల్లెటూరి బావ

నిర్మాత: **ఎ.వి. సుబ్బారావు**
దర్శకత్వం: **కె. ప్రత్యగాత్మ**

సంగీతం: తాతినేని చలపతిరావు
మాటలు: భమిడిపాటి రాధాకృష్ణ
ఫోటోగ్రఫీ: పి.యస్. సెల్వరాజ్
పాటలు: ఆచార్య ఆత్రేయ, సి.నారాయణరెడ్డి,
కొసరాజు, ఆరుద్ర

NVKR

నవయుగ

ఆదరాభిమానాలను సర్వదా అందజేస్తున్న
సహృదయులైన ప్రేక్షకులకు, మిత్రులకు, హితులకు
స్వాతంత్ర్య దినోత్సవ అభివందనలు
లక్ష్మీటాకీస్
రాజమండ్రి

విశాలాంధ్ర
స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక అనుబంధం

సహృదయులైన మా ప్రేక్షకులకు, కళాకారులకు,
డిస్ట్రిబ్యూటర్లకు నిర్మాతలకు, హితులకు, మిత్రులకు
స్వాతంత్ర్య దినోత్సవ అభివందనలు
జయశ్రీటాకీస్–రాజమండ్రి
ప్రొప్రైటర్స్ మంతెన సూరపరాజు,
మామిడిపల్లి రామమూర్తి.

పెట్టుబడిదారీ పంథాకు స్వస్తి జరిగితేనే దేశ పురోగమనం

"క్విట్ ఇండియా"

భారత నావికాదళం తిరుగుబాటు

చిత్రకారుడు : చిత్తప్రసాద్,

భారత స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భంలో గత ఏడాది ఆగస్టు 15 న కేంద్ర ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ దేశ ప్రజల నుద్దేశించుతూ "ప్రతి మనిషి స్వేచ్ఛ సాధించేవరకు ఈ పోరాటం సాగుతుంది." అన్నారు. "సామాన్య ప్రజల నిత్య జీవితావసరాలను తీర్చే లక్ష్యం ఇంకా సాధించలేదు. దారిద్ర్యం, అసమానతలతో పోరాడి గెలిచేందుకు ప్రజలు సమైక్యంగా కృషి చేయవలసిన అవసరం ఉన్నది" అని కూడా అన్నారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆనాటి రజతోత్సవ సందర్భంలో "దారిద్ర్య నిర్మూలన" అనే బృహత్తర లక్ష్య సాధనకు మనం చేసిన వాగ్దానం, ప్రజలిచ్చిన తీర్పు సాధ్యమైనంత త్వరగా సాధించవలసి వుంది" అన్నారు.

నేడు తిరిగి ఆగస్టు 15 వచ్చింది. 26 వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాం.

ప్రధాని మంత్రి, రాష్ట్రపతి ఇచ్చిన సందేశాలు. చేసిన వాగ్దానాలు ఎంతవరకు అమలు జరిగాయి? అన్న విషయం చూస్తే రజతోత్సవం నాటి కంటే దేశంలో నేడు తీవ్ర సంక్షోభ పరిస్థితులు ఏర్పడ్డాయి. దారిద్ర్య నిర్మూలన బృహత్తర లక్ష్యం. పూర్వం కంటే మరింత దూరంగా, మరుగున పడినట్లు కనబడుతూంది.

ధరల పెరుగుదల

26 సంవత్సరాల కాలంలో దేశంలో అదివరకు ఎన్నడూ లేనంతగా నేడు ధరలు పెరిగిపోయాయి. ముఖ్యంగా ఆహార ధాన్యాలు, నిత్య జీవితావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి.

1970-73 మధ్య ఆహార ధాన్యాల ధరలు రెండు, మూడురెట్లు పెరిగాయి. టోకువస్తువుల ధరల సూచి 217 కు పెరిగింది. (1960 = 100) రూపాయి విలువ 38 పైసలకు పడిపోయింది.

దేశంలో దుర్భర దారిద్ర్యం అనుభవించుతున్నవారి సంఖ్య 20 కోట్లు-25 కోట్ల మధ్య అనగా దేశ జనాభాలో సగానికి సగం మంది ఉన్నారని ఆర్థిక నిపుణుల అంచనా. వ్యవసాయ కూలీ సగటు సంవత్సర ఆదాయం రు. 103 అంటే నెలకు రు. 10/- కూడా లేదు.

మందగించిన ఆర్థికాభివృద్ధి

దేశంలో ఆర్థికాభివృద్ధి కుంటుపడి పోయింది. 1970-71 లో దేశంలో 10 కోట్ల 70 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండితే 1972-73 నాటికి 10 కోట్ల టన్నులకు ఉత్పత్తి పడిపోయింది. ఇదే సమయంలో పారిశ్రామికోత్పత్తి 6 శాతం మాత్రమే పెరిగింది. ఇందువలన ఆర్థికాభివృద్ధి రేటు అనుకున్న దానికంటే దారుణంగా తగ్గిపోయింది. 1972-73-1973-74 మధ్య ఆర్థికాభివృద్ధి రేటు 4 శాతం మాత్రమే ఉంటుందని అంచనా.

నోట్ల ముద్రణం విపరీతంగా పెరిగింది. 1972-73 లో కేంద్ర ప్రభుత్వ లోటు బడ్జెటు రు. 250 కోట్లు ఉంటుందని అనుకుంటే రు. 860 కోట్లకు పెరిగిపోయింది. రాష్ట్రాల ఓవర్ డ్రాఫ్టులు సుమారు రు. 400 కోట్ల వరకు పెరిగాయి.

దేశంలో నిరుద్యోగులు 1 కోటి 50 లక్షల మంది-సుమారు 2 కోట్ల వరకు పెరిగిపోయారు.

సంపద కేంద్రీకరణ

ఒక వైపు దేశంలోని అత్యధిక సంఖ్యాక ప్రజల పరిస్థితులు ఈ విధంగా దుర్భరంగా తయారవుతుంటే మరో వైపు పెరిగిన జాతీయ సంపద కొద్దిమంది చేతిక్కుతూంది.

1951-1969 మధ్య కాలం టాటా సంస్థల ఆస్తులు రు. 95 కోట్ల నుండి రు. 850 కోట్లకు, బిర్లా సంస్థల రు. 51 కోట్ల నుండి రు. 800 కోట్లకు పెరిగింది.

మొత్తం 75 గుత్త పెట్టుబడిదారీ కుటుంబాల చేతుల్లో రు. 5000 కోట్ల పారిశ్రామిక ఆర్థిక పెట్టుబడి చిక్కింది.

గుప్త ధనం ఏడాదికి కనీసం రు. 1400 కోట్లు పెరుగుతూంది.

ధరల పెరుగుదల, ఆర్థిక సంక్షోభంతో అయిదవ ప్రణాళిక అయోమయావస్థలో పడింది. అసంపూర్తిగా మిగిలి పోయిన ప్రాజెక్టులను పూర్తి చేయాలనే తప్ప కొత్త ప్రాజెక్టులు చేపట్టరాదని. కొత్త పెట్టుబడులు కూడా [illegible]

26 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం నేడు ఎటువంటి ఒడిదుడుకుల పరిస్థితులలో ఉన్నదో తెలిపే కొన్ని అంశాలివి.

ఆర్థిక సంక్షోభం

"గరీబీ హటావో" నినాదంతోను, మౌలిక ఆర్థిక సామాజిక మార్పులను అమలు చేస్తామనే వాగ్దానంతోను 1971 పార్లమెంటు ఎన్నికలలోను, 1972 శాసనసభ ఎన్నికలలో అత్యధిక మెజారిటీ సంపాదించిన కాంగ్రెసు ప్రభుత్వం ఆచరణలో అట్టి మార్పులను తీసుకురావటంలో విఫలమైంది.

శ్రీ పరకాల పట్టాభి రామారావు

ఆహార రంగంలో వైఫల్యం

ధరల స్థిరీకరణకుగాను [illegible] రంగం నుండి మధ్య దళారులను [illegible], ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలని తన తీర్మానాల ద్వారా [illegible] దానిని [illegible] అమలుచేయలేకపోయింది. గోధుమ టోకు వ్యాపారాన్ని స్వాధీన పరచుకున్నప్పటికీ, [illegible] గోధుమ సేకరణ కార్యక్రమం విఫలమైంది. బియ్యం టోకు వ్యాపారాన్ని, అది విడిగా ఇంకా నిత్యజీవితావసరాల వస్తువుల టోకు వ్యాపారాన్ని స్వాధీనపరచుకోవడానికి [illegible] ద్వారా నేడు దేశంలో [illegible] అదుపు చేయడానికి, [illegible] ద్వారా [illegible] అవకాశమిస్తూంది.

బూటకపు భూ సంస్కరణలు

ఇక భూసంస్కరణలను [illegible] అమలు జరపడంలో భూమిసంస్కరణ కార్యక్రమంలో కాంగ్రెసు ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయి. భారతదేశ వ్యవసాయ రంగంలో అభివృద్ధి కుంటుపడిపోవడానికి ప్రధాన కారణం నేటికీ భూస్వామ్య అర్థ భూస్వామ్య వ్యవస్థ, భూమి కేంద్రీకరణ కొనసాగుతుండటమే కారణం. భూ గరిష్ట పరిమితి చట్టాలు, కౌలుదార్ల రక్షణ చట్టాలు ఆచరణలో బూటకంగా తయారైనాయి.

పట్టణ ఆస్తుల గరిష్టపరిమితి చట్టాలు తీసుకొస్తామని, గ్రామీణ [illegible] తీస్తామని చెప్పడమే గాని ఆచరణలో అందుకు ఎట్టి చర్యలు కాంగ్రెసు ప్రభుత్వాలు తీసుకోలేదు.

ఫలితంగా నేడు వేల కోట్ల రూపాయల గుప్తధనంతో గుత్త పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాలు దేశంలో ఒక పోటీ ఆర్థిక వ్యవస్థను నడుపుతున్నారు.

గుత్తాధిపత్యం

బ్యాంకులను జాతీయం చేసినప్పటికీ బ్యాంకుల రుణాలు ఈనాటికీ స్వార్థపరవర్గాలకు దళారీలకు, గుత్త పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాలకుమాత్రమే ముడుతున్నాయి. బలహీన వర్గాలకు ఉపయోగపడటంలేదు, జీవితబీమా యూనిట్ ట్రస్టు నిధులు, ప్రభుత్వ ఆర్థిక సహాయ సంస్థల నిధులు ధనిక వర్గాలకే అధికంగా వినియోగపడుతున్నాయి.

ఈ విధంగా దేశ ఆర్థికవ్యవస్థపై గుత్త పెట్టుబడిదారీ భూస్వామ్య వర్గాల పెత్తనమే ఈనాటికీ సాగుతూండటం వలన విదేశీ కంపెనీలను, విదేశీ వాణిజ్యాన్ని జాతీయం చేయకపోవడం వలన, ఈనాటికీ విదేశీ గుత్త కంపెనీలు మన దేశాన్నుండి ఏటా కోట్ల కొలది రూపాయలను తరలించుకు పోతున్నాయి విదేశీ మారకం అపారంగా దుర్వినియోగమవుతూంది.

రాజకీయ సంక్షోభం

దేశంలో మౌలిక ఆర్థిక, సామాజిక మార్పులకై ప్రజలిచ్చిన తీర్పును అమలు జరపడంలో కాంగ్రెసు పాలకులు విఫలం కావడంతో దేశంలో నూటికి 90 మందిగా ఉన్న ప్రజల తిండి, బట్ట, ఇల్లు, ఉపాధి మొదలైన ఏ ఒక్క సమస్య పరిష్కారం గావడంలేదు.

అధిక ధరలు, నిరుద్యోగం, ఆర్థిక అసమానతల వలన దేశంలో తీవ్ర ప్రజా అసంతృప్తి నేడు వ్యక్తమౌతూంది.

ప్రజలలో ఉన్న ఈ అసంతృప్తిని ప్రభుత్వం పట్ల గల వ్యతిరేకతను వినియోగించుకొనడానికి దేశంలోని మితవాద, మతవాద శక్తులు, మత, భాషా ప్రాంతీయ తత్వాలను రెచ్చగొడుతున్నాయి. కాంగ్రెసు లోపలగల మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు వీరితో చేతులు కలుపుతున్నారు. కాంగ్రెసులో ఈ శక్తుల [illegible]

పార్లమెంటులోను, రాష్ట్ర శాసనసభలలోను మెజారిటీలు ఉన్నప్పటికీ అనేక రాష్ట్రాలలో మంత్రివర్గాలు కూలిపోతున్నాయి. కేవలం మెజారిటీపై దేశంలో రాజకీయ సుస్థిరత ఏర్పడుతుందని కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలు బూటకమని తేలి పోయింది. పాలకుల వాగ్దానాలు, హామీలు నీటి మూటలని తేలిపోయింది.

పెట్టుబడిదారీ యేతర పంథా ఒక్కటే శరణ్యం

దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభమే, రాజకీయ సంక్షోభస్వరూపం ధరించుకొంది.

ఈ ఆర్థిక - రాజకీయ సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పాలకవర్గం గత 26 సంవత్సరాలుగా అనుసరించుచున్న పెట్టుబడిదారీ అభివృద్ధి విధానమే తప్ప వేరు కాదు. భూస్వామ్య, గుత్తపెట్టుబడిదారీ విధానాన్ని సమూలంగా రద్దుచేసి, దేశాన్ని పెట్టుబడిదారీ యేతర పంథాలో నడిపించడమే ఒక్కటే దేశపురోగమనానికి మార్గం.

స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలతో
డి.రామానాయుడు
త్వరలో సమర్పించు
ప్రసిద్ధ నవలా చిత్రములు

స్వాతంత్ర్య దిన అభినందనలు !

REGD TRADE MARK

పి. వి. రాజన్ & కో
శ్రేష్ఠమైన మద్రాసు నశ్యం అంత్
ఆర్. యస్. సుగంధ ముక్కుపొడి
తయారుచేయువారు
ఆర్కాటం (N.A.Dt.)& మద్రాసు.1

SWASTIK


డాక్టర్ పి.వి.కె.రావ్.బి.ఏ.
[illegible]
దురభ్యాసముల వల్లకలిగిన నపుంసకత్వము, నరముల బలహీనత, సుఖ వ్యాధులకు శాస్త్రీయ చికిత్సలు - ఆధునిక, విద్యుచ్ఛక్తి యంత్రములతో ప్రత్యేక చికిత్సలు. పోస్టుద్వారాకూడా చికిత్స కలదు.
రావుస్ క్లినిక్
[illegible]

సహృదయులైన
ప్రేక్షక మహాశయులకు
హితులకు - మిత్రులకు

కళాకారులకు
డిస్ట్రిబ్యూటర్లకు
నిర్మాతలకు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అశోక టాకీసు - రాజమండ్రి

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
గ్రామ్స్: సూర్యాట్రాన్స్ ఫోన్: 2268

బి.ఎస్.ఎన్. ట్రాన్స్‌పోర్టు [రిజిష్టర్డ్]
లారీ ఓనర్స్ అండ్ సప్లయర్స్
రంగాచారి స్ట్రీట్ - రాజమండ్రి-2 HO)

మా ఖాతాదార్లకు - లారీసప్లయరకు, అభిమానులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీ వెంకట సత్యనారాయణ లారీ సర్వీస్
ప్రొప్రైటర్స్: సి.హెచ్. నారాయణరావు & బ్రదర్స్
ఇన్నీసుపేట - రాజమండ్రి-2.

Grams : Standard Phones Res. 2043
Factory 1160

Narayan Graphite Crucible Works
(Regd)
RAJAHMUNDRY (A. P.)
Manufacturers of :
N. C. W. BRAND CRUCIBLES
Managing Partner: *Ch. Narayan Rao*
Suppliers of High Refractory Grade Crucibles for Melting Ferrous & Non Ferrous Metals
Suppliers to: **Railway, Govt. Mint & Big Foundaries All Over India.**
Sole Stockists:
M/s. GOVARDHAN DAS P. A.
H. O. JULUNDAR CITY

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
రుచికి, ఘాటుకి, హెచ్చు దిగుబడికి నాణ్యతకి
ఆంధ్ర దేశంలో ప్రసిద్ధిచెందిన 'సోడా గ్యాస్'
వివరాలకు ఫోన్: 2016

శ్రీ సీతారామాంజనేయ కార్బానిక్ యాసిడ్ గ్యాస్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ
ఇన్నీసుపేట * * * రాజమండ్రి-2

Grams: GENDA Phone No. 1170

Sree Venkata Rama Krishna Crucible Works
Manufacturers of High Class GENDA Brand Crucibles
RAJAHMUNDRY. (A. P)
Kothapeta.

హా ఈజీ హా

—సుధామ

ఈ గాలిగుడ్డ నీడ క్రింద
ఎదురించిన ఊపిరులకు లేచి పరిచయం చేయాలని,
శవచ్ఛాయాలై శవాలుగా లెక్క కట్టబడి
మరణాల రిజిష్టర్ కెక్కిన యీ మహానియులకు
మరో మారు గుర్తు తేవాలని,
ఈ ఊపిర్ల గురించే పీర్ల పండుగ జరిపి
ఈ శవాల గురించే మొదటి కన్నీటి జాగరణాలు సలిపి
గాలిగుడ్డ పేరు చెప్పుకుని
కొత్త టోపీలు పెట్టుకుని
గావంచాలు, సిల్కు లాల్చీలు కట్టుకుని
ఇకాశ దేశాభ్యున్నతిని చేసి చకోడీగా నములుతున్న
మహావక్త నాయకమ్మన్యులది కేలా
ఎదురిస్తున్న ఊపిరిలోకి కొత్త యూహాల్ని వదిలి
(అనుకుని) శవాలకు కొత్త జీవాన్ని పోసి
సడలిపోతున్న వెన్నెముకను తిరిగి నిలబెట్టాలని
స్వాతంత్ర్యం గెడకు ప్రమాదవాట్యం చేస్తున్న దొమ్మరివని
దాన్ని స్వతంత్ర్యంగా తన కోసమే వుంచేసుకుని
దాని వరాలన్నిటిని తన కోసమే పిండుకుని
అణువణువునా అనుభవించి
పిప్పిచేసి దుష్టశక్తి పతితీర పతితులకు
నిలువునా నిలదీసి శిల చేయాలని
రండి —
చరిత్రని సృష్టించి చరిత్రనుండి స్ఖలితమౌతున్న
ఊపిరులకు మీ ప్రాణంలోకి నింపుకొండి
మీ నిట్టూర్పుల సెగలకే
నిత బాహ్యాత భస్మమయ్యేలా చేయండి,
ఇదిగో ఈ గాలిగుడ్డ నీడ క్రింద
పాతికేళ్ళ మూర్ఛలో
వీరంతా.........
శాంత్యహింస ధర్మన్యాయ మూర్తులు
స్వాతంత్ర్య విహంగ ధావళ్య స్ఫూర్తులు
వీరందరికీ ఇంకా బానిసతనం తీరలేదు
శృంఖలాలు విడలేదు
వేసుకున్న చెట్టుకు పెరుగు మేడిపళ్ళు పుట్టాయి,
నిగనిగల ధగధగలతో జాతి వరలిస్తున్న నేత
ఇనాళ పొట్టలు పగిలాయి
పురుగులు దొర్లుతున్నాయి
రక్తాలు కార్చిన వాళ్ళకు
శక్తులు ధారపోసిన వాళ్ళకు
సమాధినీడ తప్ప మరో జాడ లేదు
మీరంతా నిరితో సమాధుల్లోంచి లేచిరండి
ఈ మేడిపండు సమాజాన్ని ప్రక్షాళితం చేసి
నేడి వెలుగు నింపుకుని
